ప్రజాశక్తి

శుక్రవారం 24 జనవరి 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ఎమ్మెల్సీ అభ్యర్థి

లక్ష్మణరావు గెలుపు కోసం కృషి

ఆత్మీయ సమావేశంలో ప్రజాసంఘాల నేతలు

ప్రజాశక్తి-రేపల్లె

కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పిడిఎఫ్ నేత ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు గెలుపుకోసం పనిచేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల నేతలు పిలుపునిచ్చారు. రేపల్లె యుటిఎఫ్ కార్యాలయంలో గురువారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడారు. ప్రజల గొంతుకగా, ప్రజా ఉద్యమాలను బలపరుస్తూ 2007 నుండి పిడిఎఫ్ పేరుతో రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, రైతులు, వివిధ ప్రజాసంఘాల సమస్యలపై శాసనమండలిలో తాను, ఇతర పిడిఎఫ్ శాసనమండలి సభ్యులు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల్లో ప్రజా సమస్యలు వినిపించే గొంతుక పిడిఎఫ్ మాత్రమేనన్నారు. అందరి సహకారంతో శాసనమండలి సభ్యునిగా మరోసారి గెలిచి ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. సమావేశంలో యుటిఎఫ్, సిఐటియు, రైతు, 108, విద్యుత్, అంగన్వాడీ, ఆశా, ▶ 2లో

'వెలిగొండ'కు నిధుల కోసం

ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

- వెనుకబడిన ప్రకాశం జిల్లాపై పాలకుల నిర్లక్ష్యం బాధాకరం
- ప్రాజెక్టును పూర్తి చేసేందుకు రూ.4 వేల కోట్లు కేటాయించాలి
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

ర్యాలీలో పాల్గొన్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, ఇన్‌సెట్లో మాట్లాడుతున్న రాఘవులు

ప్రజాశక్తి-కనిగిరి, హనుమంతునిపాడు

జిల్లాలోని పాలకులందరూ ప్రజలకు సేవ చేయాలని ఉంటే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు నిధులు కేటాయించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు కోరారు. కనిగిరి పట్టణంలోని క్లబ్ రోడ్లో గురువారం వెలిగొండ జలాల సాధన సదస్సు సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి.కేశవరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య

సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు

వక్తగా బివి.రాఘవులు మాట్లాడుతూ దేశంలో అత్యంత వెనుకబడిన జిల్లా ప్రకాశం జిల్లా అని, అటువంటి షాడో జోన్ ప్రాంత అభివద్ధికి పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. వెనుకబడిన ప్రకాశం జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం కనిగిరి అని అన్నారు. హైదరాబాదు, విశాఖపట్నంతో పోల్చుకుంటే 100 సంవత్సరాలు అభివృద్ధిలో వెనక్కు వెళ్లిందని, దీనికి కారణం పాలకుల నిర్లక్ష్యమేనన్నారు. వెలిగొండకు తక్షణమే వచ్చే బడ్జెట్లో ▶ 2లో

అభివాదం చేస్తున్న సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు

కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా

26న రైతుల ర్యాలీ

సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కేంద్ర ప్రభుత్వ రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న ఒంగోలులో మోటార్ సైకిల్, ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించనున్నట్లు సంయుక్త కిసాన్ మోర్చా నేతలు ప్రకటించారు. ఒంగోలులో మల్లయ్య లింగం భవనంలో గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ రంగారావు మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశానికి అన్నం పెట్టే రైతాంగం పట్ల చిన్నచూపు చూస్తోందన్నారు. ఏడాది పాటు సాగిన రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాతపూర్వకంగా ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలేసిందన్నారు. ఆ రోజు ఉద్యమానికి తలొగ్గి రద్దు చేసిన నల్ల వ్యవసాయ చట్టాలను తిరిగి అమలు చేసేందుకు కుట్ర పన్నుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన సహకార చట్టం, వ్యవసాయ సాంకేతిక చట్టం మొత్తం రైతాంగాన్ని కార్పొరేట్ కంపెనీల పెత్తనం కిందకి తెచ్చేందుకేనని ధ్వజమెత్తారు. రైతాంగ సమస్యలు పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, పండించిన పంటలకు డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర నిర్ణయించి, దానికి చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను యధాతదంగా అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26న ఒంగోలులో జరిగే బైక్, ట్రాక్టర్, ఆటోల ర్యాలీలో జిల్లాలోని రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికులు, పేదలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకట్రావు, ఎపి రైతు సంఘ అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలిత కుమారి, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కె.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాఠశాల విద్యా కమిషనర్ విజయరామరాజు

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

▶ 8లో

ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావు గెలుపు కోసం కృషి

(మొదటిపేజీ తరువాయి)

మెడికల్ హెల్త్ ఎస్.హెచ్.ఓ, భవన నిర్మాణ కార్మిక, రైస్‌మిల్, పెన్షనర్స్, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.వినయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి అడుగులు శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు సీహెచ్.మణిలాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.ఝాన్సీ పాల్గొన్నారు.

సదస్సుకు హాజరయిన ప్రజలు

'వెలిగొండ'కు నిధుల కోసం.. ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

(మొదటిపేజీ తరువాయి)

రూ.2 వేల కోట్లు, ఆ తర్వాత వచ్చే బడ్జెట్‌లో మరో రూ.2 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తన ఉగ్ర రూపాన్ని చంద్రబాబు వద్ద చూపించాలని, వెలిగొండ ప్రాజెక్టుకు నిధులు రాబట్టేందుకు చొరవ చూపాలని సూచించారు. ప్రకాశం జిల్లాలోని పాలకులు ప్రజలకు ప్రాతినిధ్యం వహించేలా వ్యవహరించకుండా దోచుకునే పనిలో నిమగ్నమయ్యారని విమర్శించారు. బైపాస్‌లు, డయాలసిస్ సేవలు కంటే ప్రజలకు మంచినీళ్లు కావాల్సిన అవసరం ఎక్కువగా ఉందని చెప్పారు. పీసీ పల్లిని, మోపాడును వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చాలన్నారు. వెలిగొండ సాధన కమ్యూనిస్టుల ఒక్కరికే సమస్య కాదని, ప్రజలందరి సమస్య అని, ఐక్యంగా ప్రజా ఉద్యమాలను చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించడం జరిగిందన్నారు. కానీ నిధుల కేటాయింపు జరగలేదన్నారు. నందికొండ, గుండ్లకమ్మ ఉద్యమాల ద్వారానే సాధించడం జరిగిందని, అదేవిధంగా వెలిగొండ ప్రాజెక్టును కూడా ఉద్యమం ద్వారానే సాధించుకుందామని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాల సాధన కోసం ఈ ప్రాంతం నుంచి కోటపాటి గురుస్వామి, గుజ్జుల యలమందరెడ్డి వంటి కమ్యూనిస్టు నాయకులు ఎంతగానో పోరాటం చేశారన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే ఎక్కువగా కనిగిరి ప్రాంతానికి ప్రయోజనం కలుగుతుందని, వలసల నివారణ జరుగుతుందని, వ్యాధుల బారినపడి ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా ఉంటారని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తయ్యేందుకు ప్రజా పోరాటాలను తీవ్రతరం చేస్తామన్నారు. సదస్సులో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్, కంకణాల ఆంజనేయులు, నాయకులు డి సోమయ్య, ఊసా వెంకటేశ్వర్లు, ఊసా రాజ్యలక్ష్మి, కంకణాల రమాదేవి, పీసీ కేశవరావు, కె.మాల్యాద్రి, ఎం రమేష్, బడుగు వెంకటేశ్వర్లు, ఆర్ మాలకొండయ్య, పిల్లి తిప్పారెడ్డి, పి.మహేష్, ఎస్.బషీరా, లక్ష్మీప్రసన్న, నరేంద్ర, వి మాలకొండారెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డి, శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-తర్లుపాడు: భారతదేశ స్వాతంత్రం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ పోరాటం నేటి యువతకు ఆదర్శమని లక్ష్మక్కపల్లి మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కస్సెట్టి వెంకట జగన్‌బాబు అన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని గురువారం లక్ష్మక్కపల్లి ప్రాథమిక పాఠశాలలో, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా నివాళి అర్పించారు. ప్రధానోపాధ్యాయులు జగన్‌బాబు తన సొంత నిధులు వెచ్చించి 50 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్స్ పంపిణీ చేశారు. అలాగే మూడు రోజులపాటు రూ.3000/- ఖర్చుపెట్టి విద్యార్థులకు ఉచితంగా హ్యాండ్ రైటింగ్‌లో శిక్షణ ఇప్పించారు. ఆయనను పలువురు అభినందించారు.

26న ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి

ఏపీ రైతు సంఘం

ప్రజాశక్తి-చీమకుర్తి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఈ నెల 26వ తేదీన జరిగే ట్రాక్టర్ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు కోరారు. గురువారం సాయంత్రం స్థానిక పంగులూరి కృష్ణయ్య భవనంలో జరిగిన రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి బెజవాడ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. పమిడి వెంకట్రావు మాట్లాడుతూ ఢిల్లీలో జరిగిన రైతాంగ పోరాటం ఉపసంహరణ సందర్భంగా ప్రధానమంత్రి మోడీ రాతపూర్వకంగా హామీ ఇచ్చిన మద్దతు రేట్లు, రైతాంగ రుణాలు తదితర డిమాండ్లు అమలు చేయకపోగా, కేంద్ర ప్రభుత్వం డిజిటల్ అగ్రికల్చర్ మిషన్, నేషనల్ సహకార పాలసీ, నేషనల్ పాలసీ ఫ్రేమ్ వర్క్ ఆఫ్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ చట్టాలను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ చట్టాల వలన గతంలో మోడీ ప్రభుత్వం ఇచ్చిన నల్ల చట్టాలు కంటే రైతాంగానికి ఎక్కువ ప్రమాదం ఉందని పేర్కొన్నారు. వ్యవసాయం పూర్తిగా కార్పొరేట్ల చేతిలోకి పోతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉండే సహకార సంఘం కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి పోతుందన్నారు. ఆ సహకార సంఘాల్లో కార్పొరేట్లు, వ్యాపారస్తులు సభ్యులుగా ఉంటారని, ప్రస్తుతం ఉన్న మార్కెట్ కమిటీలు అన్ని మూతపడతాయని పేర్కొన్నారు. వ్యతిరేకంగా సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో పోరాటం మొదలైందని దానిలో భాగంగా ఈనెల 26వ తేదీన నిరసన తెలుపుతూ ట్రాక్టర్ ర్యాలీలు, మోటార్ సైకిల్ ర్యాలీలు జరుగుతున్నాయన్నారు. నిరసన ర్యాలీలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి క్రిష్టిపాటి చిన్నపరెడ్డి, మండల నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు, మాదాల నారాయణ, కొల్లూరు అక్కయ్య, మాదాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ పశువైద్యశాల పరిధిలోని సోమరాజుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, గ్రామ నాయకులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం, పశు వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ముందస్తు ప్రణాళికల ప్రకారం పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి ఎన్ హజరత్ విజ్ఞప్తి చేశారు. ఈ పశువైద్య శిబిరంలో గేదెలు, గొర్రెలు, మేకలు సాధారణ వైద్య పరీక్షలు, గర్భకోశ వ్యాధుల నిర్ధారణ, చూడి పరీక్షలు, ఎదకురాని, తిరగకట్టు పశువులను పరీక్షించి వాటికి మందులు అందించారు. అలాగే దూడలు, గొర్రెలు, మేకలకు సంబంధించి నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. మొత్తం 149 పశువులకు ఉచితంగా మందులు అందించారు. ఈ పశు వైద్య శిబిరంలో పాకల పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, సోమరాజుపల్లి గ్రామ నాయకులు శీలం చంటి, ఇతర గ్రామ నాయకులు, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు, పశు వైద్య సహాయక సిబ్బంది, మెడికల్ రిప్రజెంటేటివ్స్, పశు పోషకులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరంలో వైద్యం చేస్తున్న డాక్టర్

మహిళాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-పెద్దారవీడు

పెద్దారవీడు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఉల్లాస్ వయోజన స్వయం సహాయక శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ మహిళ చదువుతో స్వయంగా ఉపాధి కలిగి వారి అవసరాలను తీర్చుకోవడంతో పాటు వారి ఇంట మహిళలు నిరక్షరాస్యులుగా ఉండకూడదనే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అలాగే మహిళల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శిక్షణ పోస్టర్లను ఆవిష్కరించారు. మెటీరియల్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

శిక్షణ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎరిక్షన్‌బాబు తదితరులు

ఇ - ప్రొక్యూర్ మెంట్ స్వల్ప కాలిక టెండర్ నోటీసు

కార్యనిర్వాహక ఇంజనీరు, ఏ.పి.ఇ. డబ్ల్యూ. ఐ.డి.సి. ఒంగోలు వారి కార్యాలయపు ఇ - ప్రొక్యూర్ మెంట్ స్వల్పకాలిక టెండరు నిట్. నెం. 30/2024-25 నుండి, 32/2024-25 తేది : 23-01-2025 ద్వారా 3 పనులకు అర్హత గల కాంట్రాక్టర్ల నుండి ఇ - ప్రొక్యూర్ మెంట్ ద్వారా ఆన్ లైన్ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. (2 వ పిలుపు). టెండరు షెడ్యూళ్ళను తేది : 23-01-2025 రా. గం. 7.30 నుండి తేది : 27-01-2025 మ. గం. 2.30 వరకు డౌన్లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది : 27-01-025 సా. గం. 04-00 వరకు, మరియు బిడ్లు తేది : 27-01-2025 సా. గం. 04-30 నుండి తెరవబడును. ఇతర వివరములకు సెల్ 9908661999 కు ఫోన్ చేసి తెలుసుకొనవచ్చును.

సం /- పి.భాస్కరబాబు
కార్యనిర్వాహక ఇంజనీరు
ఏ.పి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి, ఒంగోలు

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, ఒంగోలు వారి కోర్టులో

E.P.No.39/2023
IN
O.S.No.410/2018

Between:
ప్రకాశం డిస్ట్రిక్ట్ పర్మినెంట్ ఫండ్ లిమిటెడ్,ఒంగోలు
.....DHR/Plaintiff

వర్సెస్
మన్నం శ్రీనివాస్ మరియు ఇతరులు .
....JDRs/Defendants

నోటీసు

To
2nd JDR
గూడ ప్రసాద్ రెడ్డి, S/o చిన బ్రహ్మారెడ్డి.
R/o ధరణి అపార్ట్‌మెంట్. ముంగమూరు రోడ్,
ఒంగోలు, ప్రకాశం జిల్లా

పైన తెలిపిన దావా నెంబరులో మీరు 2వ JDR అయియుండి కోర్టు వారు మీకు నోటీసులు. పంపించి ఉన్నారు. కోర్టు వారు పంపిన నోటీసులు మీరు తీసుకోనందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయుట ఏమనగా తేది: 29-01-2025న వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు మీకు స్వయంగా లేదా మీ తరపున వకీలు ద్వారా పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున కేసు విచారించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: **29-01-2025**

ఇట్లు
పి.వెంకటేశ్వర్లు.
షేక్.మొబీన,
న్యాయవాదులు, ఒంగోలు.
Cell No: 96409 73872.

DEBTS RECOVERY TRIBUNAL VISAKHAPATNAM
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhawan, Dabagardens, Visakhapatnam-530020.

Government Of India

Case No. OA 59 / 2022
Summons by way of Paper Publication under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of Rule 5 of the Debts Recovery Tribunal (Procedure) Rules, 1993.
Union Bank Of India, Guntur Branch
VS M/s Manjubhargava Cot-Fibres Ltd. & 5 others

To,
D-1: M/s Manjubhargava Cot-Fibres Ltd, rep by its Proprietor Sri Challa Viswanadha Bhargava Reddy, S/o. Siva Venkata Reddy, D.No.26-46-64, 2nd Line, NGO Colony, Guntur-522007. **D-2: Sri Challa Siva Venkata Reddy,** S/o. Sambi Reddy, D.No. 26-46-64/B, 2nd Line, NGO Colony, Guntur-522007. **D-3: Smt. Bhimanapati Varalakshmi,** W/o. Chandrasekhar Reddy, D.No. 26-46-64/B, 2nd Line, NGO Colony, Guntur-522007. **D-4: Smt Ummadireddy Srilatha,** W/o. Harantha Reddy, D.No. 26-46-64/B, 2nd Line, NGO Colony, Guntur-522007. **D-5: Sri Kandi Koti Reddy,** S/o. Subba Reddy, Nelaturu Village, Maddipadu Mandal, Prakasam District. **D-6: Smt. Challa Manjusha,** W/o. Vaka Murali Krishna, D.No. 26-46-64/B, 2nd Line, NGO Colony, Guntur-522007.

SUMMONS

WHEREAS, **OA No.59/2022** was listed before the Hon'ble Presiding Officer/ Registrar on **18-03-2025**.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under Section 19(4) of the Act, **OA-59/2022** filed against you for recovery of debts of **Rs.7,32,16,488/-** (Application along with copies of documents etc. annexed). In accordance with Sub section (4) of Section 19 of the Act, you the defendants are directed as under:

(1) To show cause within 30 days of service of summons as to why relief prayed for should not be granted.

(2) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.

(3) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application. pending hearing and disposal of the application for attachment of properties.

(4) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the tribunal.

(5) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Presiding Officer on **18-03-2025** at **10.30 A.M** failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and the seal of the Tribunal on this date **12th day of December 2024.**

Signature of the Officer,
Authorised to issue summons

తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలి : ఎఒ

ప్రజాశక్తి - పంగులూరు

శనగపైరులో అక్కడక్కడ ఎండు తెగులు, వేరు కుళ్ళు తెగులు కనిపిస్తున్నట్లు ఎ.ఒ. డి. సుబ్బారెడ్డి తెలిపారు. తెగుళ్ల నివారణకు భావిష్టిన్ మందును వినియోగించాలని సూచించారు. మండలపరిధిలోని కొండ మంజులూరు గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.ఒ రైతులతో కలిసి శనగ పంటను పరిశీలించారు. అనంతరం ఎఒ మాట్లాడుతూ శనగ పంటలో వేరు కుళ్ళు , ఎండు తెగులు నివారణకు భావిష్టిన్ మందును లీటర్ నీటిలో 2.5 గ్రాములు చొప్పున తెగులు ఉన్న మొక్కల చుట్టుపక్కల పిచికారీ చేయాలన్నారు. ఈ తెగులు నివారణ కోసం తప్పనిసరిగా జొన్న లేదా మొక్కజొన్నతో పంట మార్పిడి చేయాలన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు ఈనెలాఖరులోపు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. పంటల బీమా చేయించుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఆయా రైతు సేవా కేంద్ర అధికారులను కలిసి, పంట నమోదు చేయించుకోవాలన్నారు. లేకుంటే బీమా వర్తించదని తెలిపారు. ఈ సమావేశంలో రైతు సేవా కేంద్రం అధికారి శైలేష్ ,అక్షర రాణి, రైతులు పాల్గొన్నారు.

పంగులూరులో శనగ పంటను పరిశీలిస్తున్న ఎఒ సుబ్బారెడ్డి

అద్దంకిలో పంటలు పరిశీలిస్తున్న ఎఒ వెంకట కృష్ణ

అద్దంకి : రసాయన రహిత ఆహార ఉత్పత్తులకు డిమాండ్ రానున్నట్లు ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని తిమ్మాయపాలెం గ్రామంలో పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ గ్రామంలో రసాయనిక పురుగుల వినియోగించకుండా రైతులు 10 ఎకరాలలో శనగ పంట పండిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పంట పూత కాయ దశలో ఉందన్నారు. ఈ నేపథ్యంలో వేపనూనె పిచికారీ చేసుకోవాలని సూచించారు. విచ్చలవిడి పురుగు మందుల వినియోగం ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం.లో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గుర్రం పేరయ్య ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

శాంతమ్మకు చెక్కు అందజేస్తున్న పోలీసు అధికారులు

డిఎస్‌పి రత్తయ్యకు నివాళి

ప్రజాశక్తి -యద్దనపూడి

యద్దనపూడి మండలం సూరవరపల్లి గ్రామంలో డిఎస్‌పి మద్దులూరు రత్తయ్య సంస్మరణసభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ పోలీస్ అసోసియేషన్ ఆధర్యంలో పోలీసు ఉన్నతాధికారులు రత్తయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రత్తయ్య సతీమణి సమలత లావణ్య, కుమారులు రోన్నీ బెనెల్లన్, రిన్నీ అల్లెన్, తల్లి శాంతమ్మకు చెక్కును అందజేశారు. రత్తయ్యకు నివాళు లర్పించిన వారిలో అడిషనల్ ఎస్‌పి రమణ, డిఎస్‌పిలు బాజీ, బాలసుందరం, బాల సుబ్రమణ్యేశ్వర రావు, రత్తయ్య చిన్ననాటి స్నేహితులు, మార్టూరు సిఐ మద్దినేని శేషగిరిరావు. యద్దనపూడి ఎస్ఐ రత్నకుమారి, రాజకీయ పార్టీల నాయకులు, బంధుమిత్రులు ఉన్నారు.

ఉపాధి హామీ పనుల ద్వారా

పేదలకు జీవనోపాధి కల్పించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పేదలకు ఉపాధి హామీ చట్టం ద్వారా జీవనోపాధి కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి మండల అధికారులతో గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని 25 మండలాలలో కేటాయించిన పనులలో 80శాతం కంటే తక్కువగా ఉన్న మండలాలలో జనవరి,ఫిబ్రవరి,మార్చి నెలల్లోపు ఇచ్చిన లక్ష్యాలను పూర్తికి రోజువారి లక్ష్యాలు నిర్దేశించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసి వారి పని శాతాన్ని మెరుగుపరచుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులలో ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు ఎక్కువ పని దినాలు కల్పించాలన్నారు. ఇప్పటివరకు ఎస్సీ కుటుంబాలకు 70.49 శాతం, ఎస్టి కుటుంబాలకు 59.68శాతం, ఇతర కుటుంబాలకు 59.27 శాతం పని దినాలు కల్పించామన్నారు. 100శాతం గృహాల జియో టాగింగ్ పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రజలందరూ ఆధార్ కార్డులు కలిగి ఉండాలన్నారు. ఆధార్ కార్డు లేని వారు వెంటనే కామన్ సర్వీస్ సెంటర్లలో వారి వివరాలను నమోదు చేసుకుని ఆధార్ కార్డులు పొందాలన్నారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఆధార్ నమోదుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి సచివాలయంలోని సిబ్బంది ప్రతి ఒక్కరూ బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలన్నారు. సమావేశంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ.వి.విజయలక్ష్మి, పిడి డిఆర్డిఏ పద్మ, డి ఎల్ డి వో సి.హెచ్ విజయలక్ష్మి, జి.ఎం.డి.ఐ.సి బి శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వెంకట మురళి

మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలి

ప్రతి గ్రామ పంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ జె.వెంకటమురళి కోరారు. ప్రభుత్వ పాఠశాలల పున్న నిర్మాణం, బోధనా సిబ్బంది పునర్విభజనపై విద్యాశాఖ, అనుబంధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో డ్రాప్స్ అవుట్స్, బాల్య వివాహాలు అరికట్టడం, నాణ్యమైన విద్యా బోధన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మార్పులు తెచ్చేందుకు ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వ జిల్లా పరిషత్తు, మండల పరిషత్తు, మున్సిపల్ యాజమాన్యాల పరిధిలో ఐదు రకాల పాఠశాలలు నడుస్తున్నాయన్నారు. వీక్షణ సమావేశంలో డీఈవో పురుషోత్తం, డ్వామా పిడి విజయలక్ష్మి, డి ఆర్ డి ఎ పిడి పద్మ, బాపట్ల, చీరాల ఆర్డీవోలు పి గ్లోరియా, చంద్రశేఖర్, ఎండీఓలు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన యువతి ఆచూకీ కనుగొనాలని వినతి

ప్రజాశక్తి - చీరాల

అద్దంకిలో ఇటీవల అదృశ్యమైన కుంచాల మనీషా ఆచూకీని కనుగొని తమకు అప్పజెప్పాలని కోరుతూ ఆమె కుటుంబ సభ్యులు చీరాల డిఎస్‌పి మహ్మద్ మోయిన్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మనీషా తల్లి సునీత మాట్లాడుతూ తమ కుమార్తె మూడు నెలల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లినట్లు తెలిపారు. ఆమె కోసం ఎంత గాలించినా ఆచూకీ లభ్యం కాలేదని తెలిపారు. దీంతో అప్పట్లో అద్దంకి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మనీషా అదృశ్యంపై తమకు పలు అనుమానాలు ఉన్నట్లు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. దీంతో స్పందించిన డిఎస్‌పి మాట్లాడుతూ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి న్యాయం చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.డిఎస్‌పికి వినతి పత్రం అందజేసిన వారిలో మనీషా తల్లి సునీత, మేనమామ శేషారావు ఉన్నారు.

మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- బాపట్ల :

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ,విద్య శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, తాతా జయప్రకాష్ నారాయణ, గొలపల శ్రీనివాసరావు, ముక్కాల సాంబశివరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

చీరాల టిడిపి జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను స్థానిక గడియార స్తంభం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి అధికార ప్రతినిధి మహేందర్ నాథ్ ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అందరికీ పండ్లు , బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్లూమ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ సజ్జ హేమలత ,చీరాల పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు ఐదవ వార్డు కౌన్సిలర్ సూరగాని లక్ష్మి, సలగల లలిత, తెలుగుదేశం, జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

బాపట్లలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

పర్చూరు : రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను స్థానిక బొమ్మల సెంటర్‌లో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు సుభాని కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ గౌస్, గడ్డిపాటి శ్రీనివాసరావు, కొండ్ర గంటి శివ, చెరుకూరు శ్రీధర్, అల్లం శ్రీను, ఎం.సురేష్, బొల్లా మేస్త్రి, సిహెచ్.వెంకటేశ్వర్లు ఎస్‌కె. బాచి, ఎస్‌కె. జానీ పాల్గొన్నారు.

అద్దంకి : టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మణికేశ్వరంలో నిరుపేదలకు నిత్యావసర వస్తువులు అందించారు,ఈ కార్యక్రమంలో ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బడావలి, మీరావలి, రఫీ, ఆదినారాయణ, మాధ్యూస్, దావీదు, అబ్బుల్లా, సుధాకర్ రెడ్డి, బుల్లయ్య,ముస్తఫా, సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.

నిజాంపట్నం : మంత్రి నారాయణ లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నరేష్ యాదవ్, టిడిపి నాయకులు గంగరాజు, మోహనరావు, టిడిపి, జనసేన నాయకులు, పాల్గొన్నారు.

చీరాలలో మాట్లాడుతున్న మహేంద్ర నాథ్

విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

చెడు వ్యసనాలకు బానిసై జీవితాని ఎందుకు సర్వనాశనం చేసుకుంటున్నావని మేనమామ మందలించాడని, మనస్తాపంతో గోడపైనుంచి దూకి ఓ యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన మార్టూరు మండలం జమునపల్లి గ్రామ సమీపంలోని శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ గ్యాప్ వద్ద గురువారం రాత్రి చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. జంకే రామిరెడ్డి నగర్ కాలనీకి చెందిన కన్నెబోయిన ఆంజనేయులు కుమారుడు సుబ్బయ్య (16) కడప జిల్లా ఖాజీపేటలోనున్న తన మేనమామ వద్ద ఉంటూ చదువుకుంటున్నాడు. స్నేహితుల కలిసి మద్యానికి బానిస అయ్యాడు. దీంతో మేనమావ మందలించాడు. మనస్తాపానికి గురైన సుబ్బయ్య ఇంట్లో చెప్పకుండా బస్సు ఎక్కి కొమటికుంట జంక్షన్ వద్దకు చేరుకున్నాడు. అక్కడి నుంచి జమునపల్లి గ్రామ సమీపంలో ఉన్న శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ గ్యాప్ వద్దకు వెళ్లాడు. తాను చనిపోతున్నట్లు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు తెలిపాడు. అనంతరం ప్రాజెక్టు గ్యాప్ గోడపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న రూరల్ ఎస్ఐ అంకామరావుతన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మతదేహాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తంమార్టూరు ప్రభుత్వ సర్జన వైద్యశాలకు తరలించారు మతుడి బంధువులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంకామరావు తెలిపారు.

అశోక్‌బాబుకు అభినందలు తెలుపుతున్న నాయకులు

అశోక్‌బాబుకు అభినందనలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

వైసిపి వేమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబును ఆ పార్టీ అధిష్టానం రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించింది. అందులో భాగంగా వెల్లటూరు మాజీ సర్పంచి చౌటూరి లక్ష్మీ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు అశోక్ బాబును గురువారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ అశోక్‌బాబు నియోజక వర్గ ప్రజలకు అనతి కాలంలోనే దగ్గరైనట్లు తెలిపారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కారం కోసం అశోక్‌బాబు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చౌటూరు రవీంద్ర, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఉచిత కేన్సర్ వైద్య శిబిరం

ప్రజాశక్తి - చీరాల

చీరాల ప్రభుత్వ వైద్యశాలలో ఒంగోలుకు చెందిన హెచ్‌సిజిఎంఎన్‌ఆర్ కేన్సర్ సెంటర్ వారి ఆధ్వర్యంలో నేడు ఉచిత కేన్సర్ వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ మార్కెట్ ఎగ్జిక్యూటివ్ సిహెచ్. శరత్‌బాబు తెలిపారు. ప్రతి నెలా నాలగవ శుక్రవారం ఉచిత కేన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నంగా ఉచితంగా కేన్సర్ శస్త్ర చికిత్స నిర్వహించున్నట్లు ఆయన తెలిపారు. రేడియేషన్ చికిత్సకు అనుభవజ్ఞులైన వైద్యులు. సిబ్బంది వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ అల్లా దీప్తి పాల్గొని వైద్యసేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. చీరాల పరిసర ప్రాంత ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శరత్‌బాబు కోరారు.

వాలంటీర్లకు శిక్షణ

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ఉల్లాస శిక్షణా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వయోజన విద్య సూపర్ వైజర్ పోతురాజు, ఎంఇఒ సుధాకరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరక్షరాస్యులైన మహిళలను మొదటి విడతలో భాగంగా 650 మందిని గుర్తించినట్లు తెలిపారు. ప్రతి పదిమంది నిరక్షరాస్యులకు ఓ వాలంటీర్‌ను నియమించినట్లు తెలిపారు. ఆ వాలంటీర్ల ఆన్‌లైన్ ద్వారా అక్షరాల నేర్పించడం, అంకెలు నేర్పించడం, ఆన్‌లైన్ మోసాలను ఎలా అరికట్టాలో నేర్పడం, ఆర్థిక అక్షరాస్యతపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి మహిళా అక్షరాస్యులు కావాలనే ఉద్దేశంతో ఉల్లాస్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. వాలంటీర్లు మహిళా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రతి రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకూ అక్షరాలు నేర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం కోటేశ్వరరావు, సిసిలు, ఎల్‌సి భాస్కర్, వాలంటీర్లు పాల్గొన్నారు.

25న జాబ్ మేళా

ప్రజాశక్తి-మార్టూరు

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో ఈనెల 25న నిరుద్యోగ యువతీ, యువకులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం 8.30 గంటల జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో 8 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. పదవ తరగతి నుంచి పీజీ వరకూ విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు జాబ్ మేళాకు హాజరు కావచ్చునని తెలిపారు. నియోజక వర్గ పరిధిలోని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

'ఆడపిల్ల' దేశానికి గర్వకారణం

గురుకుల పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-బాపట్ల

ఆడపల్లి దేశానికి గర్వకారమని బాపట్ల ప్యాడిసన్ పేట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మౌనిక తెలిపారు. శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవ సందర్భంగా స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ ఆడపిల్లను పుట్టనిద్దాం.. బతకనిద్దాం.. బతుకునిద్దాం చదవునిద్దాం.. ఎదగనిద్దాం.. ఆడపిల్ల దేశానికి గర్వకారణమని చాటి చెబుదాం. నేటి ఆడబిడ్డే రేపటి అమ్మ, అలాంటి అమ్మను ఆదరిద్దాం. ప్రోత్సాహాన్ని అందిద్దామని తెలిపారు. ఆడపిల్లలపై సమాజంలో వివక్ష ఉందన్నారు. వివిధ సామాజిక, సాంస్కృతిక ,మతపరమైన ఆచారాల కారణంగా ఆడపిల్లలకు రక్షణలేని వాతావరణం ఉందన్నారు. దీనిని మార్చేందుకు బాలికల అభ్యున్నతి, విద్యాభివద్ధి కోసం ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అవి పూర్తిస్థాయిలో

బాలికా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు

సత్ఫలితాలు ఇవ్వలేదన్నారు. ఇటీవల చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడులు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు .ఢిల్లీలో జరిగిన నిర్భయ మొదలు నిన్నమొన్నటి వరకూ చోటు చేసుకున్న అనేక ఘటనలు కలవరపెడుతున్నాయన్నారు. అమ్మాయిలను మానసికంగా వేధించటం, సమాజంలో వారికి రక్షణ లేకుండా చేసే చర్యలు నిత్యం తారసపడుతూనే ఉన్నాయన్నారు. అభం, శుభం తెలియని చిన్నారులపై అత్యాచారాల పాల్పడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇటీవల కొన్ని చోట్ల బాలికలను దారుణంగా అత్యాచారం చేసి దహనం చేసిన ఘటనలు కలచివేస్తున్నట్లు తెలిపారు. బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు చేస్తున్న కషి పూర్తిస్థాయిలో సత్ఫలితాలు ఇవ్వటం లేదనే వాదన వినిపిస్తోందన్నారు. ఆడపిల్లల రక్షణ కోసం నిర్భయ, పోక్సో వంటి చట్టాలు అమలు చేస్తున్నా వారిపై దాడులు ఆగడటం లేదన్నారు.

నేటి ఆడబిడ్డే రేపటి అమ్మ అనే విషయాన్ని గుర్తించాలన్నారు. ఆ దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది యశోదా దేవి ,గోల్డెన్ మేరీ, ప్రిన్సిపల్ భవాని , విద్యార్థినులు పాల్గొన్నారు.

పింఛన్లు పరిశీలన

ప్రజాశక్తి-చెరుకుపల్లి

లబ్ధిదారురాలిని పరిశీలిస్తున్న అధికారులు

వికలాంగ పింఛను రూ.15 వేలు తీసుకుంటున్న లబ్ధిదారుల అర్హతను వైద్యబృందం గురువారం పరిశీ లించారు. మండల పరిధిలో మొత్తం 30 వికలాంగులు రూ.15వేల చొప్పున పెన్షను పొందు తున్నారు. వారిని గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నుంచి వచ్చిన వైద్యులు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ జయ కష్ణ, వైద్య బందం పరిశీలించారు. రిపోర్టులను జిల్లా అధికారులకు అంద జేయనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్లు, స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఆర్‌డిఒ రామలక్ష్మి

భూసర్వేను సక్రమంగా నిర్వహించాలి

ఆర్‌డిఒ రామలక్ష్మి

ప్రజాశక్తి- భట్టిప్రోలు

రెండో విడత భూ రీ సర్వేలో ఎలాంటి తప్పులు జరగకుండా సక్రమంగా నిర్వహించాలని రేపల్లె ఆర్‌డిఒ రామలక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని సూరేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వేను ఆర్‌డిఒ గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే అధికారులకు రైతులు సహకరించాలన్నారు. రీసర్వే జరగనున్న సర్వే నంబర్ల రైతులకు ముందుగా నోటీసులు జారీచేయాలన్నారు. ఆ రైతులందరూ సర్వేలో పాల్గొనే విధంగా చూడాలన్నారు. సర్వే ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. అందుకు తగిన విధంగా సర్వే సిబ్బంది, రైతులు సమిష్టిగా సర్వే పూర్తికి సహకరించు కోవాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ క్రమం తప్పకుండా సిబ్బంది వ్యవహరించాలన్నారు. రీసర్వేకు సంబంధించిన వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అనంతరం తహాశీల్దారు కార్యాలయంలో సర్వే ప్రక్రియ, ఆన్‌లైన్‌లో నమోదుపై విఆర్‌ఒలు, సర్వేయర్లతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు మేక శ్రీనివాసరావు, ఆర్‌ఐ ఫణి కుమార్, సర్వేయర్ బి.శ్రీనివాసరావు, విఆర్‌ఒలు, గ్రామ సర్వేయర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సర్వీస్ ప్రొవైడర్ల గుర్తింపు మేళా

ప్రజాశక్తి-అద్దంకి

మాట్లాడుతున్న కమిషనర్ రవీంద్ర

అద్దంకి పురపాలక సంఘ కార్యాల యంలో మెప్మా ఆధ్వర్యంలో సర్వీస్ ప్రొవైడర్లు గుర్తింపు మేళా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్.శ్రీలత అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పురపాలక సంఘ కమిషనర్ బి.రవీంద్ర హాజరయ్యారు. ఈ సమావేశానికి సుమారు 70 మంది సర్వీస్ ప్రొవైడర్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్వీస్ ప్రొవైడర్స్‌ను హోమ్ ట్రయాంగిల్ యాప్ అనే సంస్థ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ మెప్మా అనుసంధానంతో యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ కో అర్హులైన సర్వీస్ పేరులలో ఏసీ రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, వాటర్ ప్యూరిఫైయర్, గ్రీజర్ రిపేరు చేయడం, వడ్రంగి ప్లంబింగ్, బ్యూటీషియన్, విద్యుత్ తదితర సేవలను హోమ్ ట్రయాంగిల్ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. తద్వారా సర్వీస్ ప్రొవైడర్స్ అందరికీ ఆన్‌లైన్ ద్వారా ఉపాధి అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ కార్యాలయం మేనేజర్ శ్రీదేవి, ఆర్‌పిలు, ఎంఇసిలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విక్టర్ ఇమ్మానియేల్

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి- చెరుకుపల్లి

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు సిజిఆర్ఎఫ్ చైర్మన్ విక్టర్ ఇమ్మానియేల్ తెలిపారు. చెరుకుపల్లిలో ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కన్జ్యూమర్ గ్రీవెన్సెస్ రిడ్రెసెల్ ఫోరం ఆధ్వర్యంలో విద్యుత్ అదాలత్ మరియు అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిజిఆర్ఎఫ్ చైర్మన్ విక్టర్ మానియేలు, సిజిఆర్ఎఫ్ వివిధ విభాగాల సభ్యులు పాల్గొని వినియోగదారుల సమస్యలను పరిష్కరించారు. బాపట్ల డివిజన్ పరిధిలో విద్యుత్ బిల్లులు మరియు సబ్సిడీ సంబంధిత అపరిష్కృతంగా ఉన్న 12 సమస్యలకు పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఇమ్మానియేల్ మాట్లాడుతూ వినియోగదారులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నా, సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే విజయవాడ గుణదలలోని సిజిఆర్ఎఫ్ కార్యాలయంలో సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ ఎఫ్‌మెంబర్ టెక్నికల్ కె. వెంకటకష్ణ, సిజిఆర్ఎఫ్ మెంబర్ ఫైనాన్స్ ఆర్‌సిహెచ్ శ్రీనివాసరావు , మెంబర్ ఇండిపెండెంట్ ఎ. సునీత, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గువ్వల ఆంజనేయులు . చెరుకుపల్లి డిఒ ఆర్ విజయ్ శ్రీనివాస్, డిఇలు, ఎఇలు పాల్గొన్నారు.

సిద్ధయ్య సతీమణికి బివి.రాఘవులు పరామర్శ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సిద్ధయ్య సతీమణి అంజమ్మను పరామర్శిస్తున్న బివి.రాఘవులు

సిపిఎం సీనియర్ నాయకులు వై.సిద్ధయ్య సతీమణి అంజమ్మను పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు పరామర్శించారు. గురువారం నాడు ఒంగోలు విచ్చేసిన ఆయన సిద్ధయ్య నివాసానికి వెళ్లి.. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల అంజమ్మ అస్వస్థతకు గురై వైద్యం పొందిన అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న రాఘవులు కనిగిరి పర్యటనకు వచ్చిన సందర్భంగా ఒంగోలు వచ్చి పరామర్శించారు, రాఘవులు వెంట పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ మాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు ఉన్నారు.

ప్రమాద రహిత ప్రయాణమే లక్ష్యం

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రమాద రహిత ప్రయాణమే లక్ష్యంగా రాకపోకలు సాగిద్దామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా మార్కాపురం పట్టణంలో గురువారం జరిగిన అవగాహన ప్రదర్శనలో ఎమ్మెల్యే కందుల ముఖ్యఅతిథిగా మాట్లాడారు. వాహన చోదకుల అతివేగం కూడా ప్రమాదాలకు కారణంగా చెప్పవచ్చన్నారు. ప్రాణం కంటే మించినది మరొకటి లేదన్నారు. అనంతరం స్థానిక ఎస్‌వికెపి కళాశాల నుండి అవగాహన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌టిఓ అమర్‌నాయక్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కె.మాధవరావు, మార్కాపురం సిఐ పి.సుబ్బారావు, పట్టణ ఎస్‌ఐలు ఎం.సైదుబాబు, డాక్టర్ రాజమోహన్‌రావు, మార్కాపురం రూరల్ ఎస్‌ఐ పి.అంకమరావు, ట్రాఫిక్ ఎస్‌ఐ అహరోను, పోలీసు సిబ్బంది, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల ద్వారా వచ్చిన

అర్జీలపై తక్షణ చర్యలు

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట మురళి

జిల్లాలో నెలకొని ఉన్న పలు ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిష్కరించడానికి జిల్లా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజా ప్రతినిధులు ఇచ్చిన విన్నపాలను పరిష్కరించడానికి తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయడానికి ప్రభుత్వ భూములను గుర్తించి ఫిబ్రవరి 28 నాటికి నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. చీరాల మండలంలో ఎత్తిపోతల పథకం ద్వారా 4,500 ఎకరాలకు సాగునీరు అందించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. చీరాల కుందేరు కాలువ ఆక్రమణలు పరిశీలించాలని రెవెన్యూ,డ్రైనేజీలు అధికారులను ఆదేశించారు. మోటుపల్లి వీరభద్ర స్వామి ఆలయాన్ని అభివద్ధి చేయడానికి కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారుల భూసేకరణలో నష్టపోయిన ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని అధికారులకు చెప్పారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ కష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, బాపట్ల,చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారులు పి గ్లోరియా, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని వినతి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ



మాట్లాడుతున్న జేపీసీ నాయకులు

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీకి డివైఎఫ్ఐ, జేఏసీ నాయకులు వినతిపత్రం అందించారు. గురువారం నాడు డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ జోనల్ స్థాయి మీటింగ్ కు హాజరైన స్కూల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ విజయరామరాజును డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేఎఫ్ బాబు నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు ఆర్ జగదీష్ కలసి వినతి పత్రం అందించారు. ప్రకాశం జిల్లాలో 167 పీటి పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన దృష్టికి తెచ్చారు. 72 పోస్టులు మాత్రమే ఖాళీలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారని ఆయనకు వివరించారు. వెంటనే 167 పోస్టులతో పాటు ఖాళీలు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రాజు, రసూల్, మరియబాబు, నాగరాజు, మస్తాన్, వేణు, మణి, కుమారు, రాము పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న సిపిఎం నాయకులు, ర్యాలీ ముందుభాగాన ఎర్ర చీరలతో మహిళా కార్యకర్తలు

ఎరుపెక్కిన కనిగిరి

- వెలిగొండ జలాల సాధన సదస్సు సందర్భంగా భారీ ర్యాలీ
- అలరించిన కోలాట ప్రదర్శన

ప్రజాశక్తి-కనిగిరి

భారీ ర్యాలీలో పాల్గొన్న మహిళలు, చిన్నారులు

కనిగిరి పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన వెలిగొండ జలాల సాధన సదస్సు సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని ఆర్ అండ్‌బి కార్యాలయం నుండి సుగుణావతమ్మ హాస్పిటల్స్ సెంటర్ వరకు ర్యాలీ సాగింది. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి సిపిఎం శ్రేణులు, ప్రజానీకం, ప్రజాసంఘాల నాయకులు, వివిధ రంగాల వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎర్రజెండాలతో కనిగిరి ఎరుపెక్కింది. భారీ ప్రదర్శన ర్యాలీతో పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ కిక్కిరిశాయి. నేరేడుపల్లికి చెందిన చిన్నారులు ఉత్సాహంగా ఉద్యమ, పోరాట గేయాలు ఆలపించారు. కోలాట ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రజానాట్యమండలి గీతాలతో పాటు డప్పుల హోరు కనిగిరిలో మారుమోగింది. ప్రదర్శనలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు పాల్గొనగా అడుగడుగునా ప్రజలు, ఘన స్వాగతం పలికారు. ర్యాలీలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్, జివి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, నాయకులు డి.సోమయ్య, ఊసా వెంకటేశ్వర్లు, ఊసా రాజ్యలక్ష్మి, కంకణాల రమాదేవి, పీసీ కేశవరావు, కె.మాల్యాద్రి, ఎం.రమేష్, బడుగు వెంకటేశ్వర్లు, ఆర్.మాలకొండయ్య, పిల్లి తిప్పారెడ్డి, పి.మహేష్, ఎస్.బషీరా, లక్ష్మీప్రసన్న, నరేంద్ర, వి.మాలకొండారెడ్డి, మీగడ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తలకు అండగా 'లోకేష్'

పుట్టినరోజు వేడుకల్లో మంత్రి స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలో కేక్ కట్ చేస్తున్న మంత్రి స్వామి

దేశంలోనే ఏ పార్టీ చేయని విధంగా సభ్యత్వాలు నమోదు చేసి.. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉండే విధంగా ప్రతి కార్యకర్తకు బీమా ఏర్పాటు చేసిన ఘనత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కే దక్కుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయ, వాలంటీర్ల, వయోవద్ధుల శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం నాడు శింగరాయకొండ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విద్యాశాఖ, ఐటి మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కందుకూరు రోడ్డు వద్ద ముందుగా నందమూరి తారకరామారావు, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాల వేసి.. నివాళులర్పించారు. అనంతరం లోకేష్ పుట్టినరోజు కేకును మంత్రి స్వామి కట్ చేశారు. అనంతరం అక్కడ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కష్ణ, నాయకులు మించల బ్రహ్మయ్య, కోనపురెడ్డి వెంకటసుబ్బారావు, ఎస్‌కె సందానిభాష, ఇమ్మడిశెట్టి రామారావు, పులి ప్రసాద్, పాకల సర్పంచ్ సైకం చంద్రశేఖర్, గాలి హరిబాబు, తెలుగు యువత అధ్యక్షులు షేక్.సనావుల్లా పాల్గొన్నారు.

ఒంగోలు కలెక్టరేట్: మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఒంగోలు టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, మేయర్ గంగాడ సుజాత పాల్గొని కేకును కోసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, టిడిపి నాయకులు యక్కల తులసీరావు, శింగరాజు రాంబాబు, టివి శ్రీరామమూర్తి, వైవి సుబ్బారావు, రాజ్‌విమల్, బొడ్డపాటి వెంకట్, బండారు మదన్, కార్పొరేటర్లు ఆదిపూడి శాండిల్య, శ్రీరామ నాగభూషణం, అంగిరేకుల గురవయ్య, చింతపల్లి గోపిచంద్, పసుపులేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మార్కాపురంలో కందుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఒంగోలులో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

మార్కాపురం: మంత్రి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆశాకిరణం అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు స్థానిక బొగ్గరపు కళ్యాణ మండపంలో గురువారం భారీ ఎత్తున నిర్వహించారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కందుల ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి వానిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, టిడిపి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు గురువారం టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ మన్నె రవీంద్ర ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని రవీంద్ర, ఉదయ్ మల్టీస్పెషాలిటి హాస్పటల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ చేకూరి ఆంజనేయులు, టిడిపి నాయకులు షేక్ జిలాని, వడ్లముడి లింగయ్య, పోతిరెడ్డి రమణారెడ్డి పాల్గొన్నారు.

పీసీపల్లిని 'వెలిగొండ' పరిధిలో చేర్చాలి

సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులుకు వినతి


వినతిపత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ప్రజాశక్తి-పీసీపల్లి

పీసీపల్లి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చాలని సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులుకు గురువారం వినతిపత్రం అందజేశారు. కనిగిరిలో సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన వెలిగొండ జలాల సాధన కమిటీ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాఘవులుకు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 51 వేల ఎకరాలు సాగు భూమి ఉందన్నారు. నీటి ఆయకట్టు మాత్రం 3400 ఎకరాలకు మాత్రమే ఉందన్నారు. కానీ సకాలంలో వానలు లేక 550 ఎకరాల్లో వరి సాగు చేశారని తెలిపారు. మండల ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లారని తెలిపారు. పీసీపల్లి మండలాన్ని ప్రాజెక్టు పరిధిలో చేర్చేందుకు సిపిఎం ద్వారా కృషి చేయాలని వారు కోరారు. మండలంలోని కలుషిత నీరు తాగటం వలన వందల మంది కిడ్నీ వ్యాధితో అల్లాడుతున్నారని తెలిపారు. కిడ్నీ వ్యాధి నివారణకు ప్రజల ఆరోగ్యం కోసం సాగర్ నీటిని మండలంలోని ప్రతి ఇంటికి కుళాయిలు ద్వారా అందచేసే విధంగా ప్రభుత్వానికి తెలపాలని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బడుగు జనార్దన్, రైతు సంఘం నాయకులు, నారపరెడ్డి మాలకొండయ్య, మూలే దశరథ రామిరెడ్డి, కొండ్రెడ్డి పెద నాగిరెడ్డి, అత్తాల ఇసాక్, దమ్ము వెంకటేశ్వర్లు, పి.నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

దల్లేవాలా ఆరోగ్యం కాపాడాలి

రైతు సంఘం నాయకుల డిమాండ్

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

పండించిన పంటలకు గిట్టుబాటు ధరల కోసం నిరవధిక దీక్ష చేస్తున్న పంజాబ్ రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాలా డిమాండ్ల పట్ల ప్రభుత్వం స్పందించి ఆయన ఆరోగ్యాన్ని కాపాడాలని రైతు సంఘం సిఎస్‌పురం మండల అధ్యక్ష, కార్యదర్శులు అంకేపల్లి వెంకటేశ్వర్లు, మారంరెడ్డి రత్నారెడ్డిలు డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక వ్యవసాయ మార్కెటింగ్‌పై సమాఖ్య వ్యతిరేక జాతీయ విధాన ముసాయిదా (ఎన్‌పిఎఫ్ఎఎం)ను తిరస్కరిస్తు అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించాలని, కిసాన్ సంస్థలతో చర్చలు జరపాలని వారు కోరారు. ఖానౌరీ సరిహద్దులో జగ్జీత్ సింగ్ దల్లేవాల్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష 53 రోజులు దాటిందని, ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో తక్షణమే చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ప్రధాని మంత్రి జోక్యం చేసుకొని దల్లేవాలా ప్రాణాలను కాపాడాలని వారు కోరారు.

కేక్ కట్ చేస్తున్న గొట్టిపాటి లక్ష్మి, వైసీపీ నాయకులు

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-దర్శి

దర్శి నియోజకవర్గ తెలుగు యువత ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం గడియార స్తంభం సెంటర్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ యువతకు రాజకీయ స్ఫూర్తి లోకేష్ అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఒక విజన్ ఉన్న నేత విద్యావంతుడు, పాలకుడుగా ఉంటే ఏం జరుగుతుందో నిరూపిస్తున్న మహా నాయకుడు మన నారా లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మారెళ్ల వెంకటేశ్వర్లు, సంగా తిరుపతిరావు, పుల్లలచెరువు సత్యనారాయణ, కల్లూరి సుబ్బు, గుర్రం బాలకృష్ణ, టౌన్ అధ్యక్షులు వాసు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భోజనం ప్యాకెట్లు అందజేస్తున్న రవీంద్రబాబు

భోజనం ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-టంగుటూరు

నారా లోకేష్ జన్మదినం సందర్భంగా జరుగుమల్లి మండల టీడీపీ అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు వృద్ధులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. మంత్రి లోకేష్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. రోడ్డు పక్కన ఆకలితో ఉండే అనాథలకు, ఒంటరి వృద్ధులకు, యాచకులకు భోజనం ప్యాకెట్స్, వాటర్ బాటిల్స్ ఇచ్చి వారి ఆకలి తీర్చారు. పోకూరి రవీంద్రబాబుకు యూత్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ తరుపున ధన్యవాదాలు తెలిపారు.

విధిగా హెల్మెట్ ధరించాలి: సిఐ

అవగాహన కల్పిస్తున్న సిఐ రామారావు

ప్రజాశక్తి-దర్శి

ప్రమాదాల నివారణకు విధిగా హెల్మెట్ ధరించాలని సిఐ వై.రామారావు అన్నారు. గురువారం గత ఏడాది కాలంలో దర్శి ప్రాంతంలో ప్రమాదాల్లో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులు పడుతున్న బాధలను వివరించి ప్రజలకు అవగాహన కల్పించారు. కుటుంబ పెద్ద ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబ పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలకు వివరించారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయటం, వాహనం స్పీడుగా నడుపుతూ సరిగా కంట్రోల్ చేయలేకపోవటం, మద్యం సేవించి వాహనం నడపటం, రోడ్డు నిబంధనలు గురించి సరిగా అవగాహన లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మంచు కాలం కావడంతో బండి సరైన కండిషన్‌లో ఉంచుకోవాలన్నారు. అలాగే బండికి సరైన లైటింగ్ కూడా ఉంచుకోవాలన్నారు. మీ కుటుంబ సభ్యులపై మీకు నిజంగా ప్రేమానురాగాలు ఉంటే మీరు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు.

భూములు ఇప్పించాలని దళితుల వినతి

ప్రజాశక్తి-పీసీపల్లి

ప్రభుత్వం ఇచ్చిన భూములకు, పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇచ్చి, ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసే విధంగా తమకు సహకరించాలని కోరుతూ మండలంలోని కోదండ రామాపురం మెట్లవారిపాలెం దళితులు గురువారం సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులుకు వినతిపత్రం అందజేశారు. రెండు గ్రామాలలోని 22 మంది దళితులకు 44 ఎకరాల భూమిని 1994లో భూమి కొనుగోలు పథకం ద్వారా ఇచ్చారని దళితులు తెలిపారు. వెంటనే భూమిని షెడ్యూల్ సహకార సంఘం వారు తనఖా పెట్టుకుని ఒక్కొక్కరికి రూ.8,400 రుణాలు ఇచ్చారని తెలిపారు. 2023లో అప్పటి ప్రభుత్వం దళితులు తీసుకున్న రుణాలు రద్దుచేసి భూమిపత్రాలు అందజేశారని, కానీ భూములు మాత్రం పొరుగు ప్రాంతాల వారి పేరుతో ఆన్‌లైన్ చేశారన్నారు. సిపిఎం ద్వారా దళితులకు భూములు ఇప్పించేందుకు కృషి చేయాలని వారు ఆయనను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్ల బాలయ్య, నారాయణమ్మ, నరసింహం, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నివాళి

నేతాజీకి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-దర్శి

నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకలు పోతవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు ధనిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నేటి తరం పిల్లలు నేతాజీ అడుగుజాడల్లో నడవాలని, దేశభక్తి పెంపొందించుకోవాలని పిల్లలకు ఉద్బోధించారు. దేశనాయకుల జీవిత చరిత్రలు బావి తరానికి స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాధవి, బసంతి, ఖాశిం పాల్గొని విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు.

ఉత్తమ తహశీల్దార్‌గా శ్రావణ్‌కుమార్

తహశీల్దార్ శ్రావణ్‌కుమార్

ప్రజాశక్తి-దర్శి

ప్రకాశం జిల్లా నుంచి ఉత్తమ తహశీల్దార్‌గా దర్శి తహశీల్దార్ ఎం.శ్రావణ్ కుమార్ ఎంపికయ్యారు. ఓటర్స్ డే సందర్భంగా ఈ నెల 25వ తేదీన విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే కార్యక్రమంలో అందుకోనున్నారు. ఈ సందర్భంగా పలువురు పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

పంటలను పరిశీలిస్తున్న అధికారులు

శనగలో సూక్ష్మధాతు లోపాలు నివారించండి

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి మండలంలోని పలు గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి డి.యుగంధర రెడ్డి శనగ, కంది పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చతుకుపాడు గ్రామంలో శనగ పైరులో సూక్ష్మ ధాతు పోషక లోపాలు ఉన్నట్లు గుర్తించారు. దీని నివారణకు 6 రకాల సూక్ష్మ ధాతు పోషకాల మిశ్రమాన్ని ఒక ఎకరానికి అర కిలో చొప్పున, 19:19:19 పొడి మందుని ఎకరానికి కిలో చొప్పున పిచికారీ చేయాలన్నారు. అలాగే వర్ధినేనిపాలెంలో కంది పైరును పరిశీలించి తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

యువకుల రక్తదానం

రక్తదానం చేస్తున్న యువకులు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కొనకనమిట్ల మండలంలో సుమారు 40 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ మంత్రి లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేపట్టటం అభినందనీయమన్నారు. రక్తదానం చేసిన వారిలో కొనకనమిట్ల మండల టీడీపీ కన్వీనర్ మూరబోయిన బాబూరావు, టీడీపీ మాజీ కన్వీనర్ టి.వెంకటేశ్వర్‌రెడ్డి, వెలిగొండ ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీచైర్మన్ కాశిరెడ్డి, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, నాయకులు ముప్ప కాటంరాజు, ఆంజనేయులు రక్తదానం చేశారు. వీరికి ఎమ్మెల్యే కందుల చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేసి రక్తదాతలను అభినందించారు.

'చంద్రబోస్' ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి-వేటపాలెం

సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు విద్యార్థులు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావు తెలిపారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేఖరరావు మాట్లాడుతూ చంద్రబోస్ బ్రిటీష్ వారిని మన దేశం నుంచి తరిమికొట్టాలంటే అహింస మార్గం కంటే పోరాట మార్గమే ముఖ్యమని, మహాత్మగాంధీతో విభేదించి, 11 సార్లు జైలు శిక్ష అనుభవించినట్లు తెలిపారు. అనంతరం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలోపదవ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రంపై ప్రతిభా పరీక్ష నిర్వహించారు. మొత్తం 70 మంది విద్యార్థులకు ప్రతిభా పరీక్షకు హాజరయ్యారు. పొగడదండ శ్రావణి, సజ్జా దివ్యశ్రీ, పధివి ధనుష్ 80 /80 మార్కులు సాధించి ఉపాధ్యాయుల నుంచి అభినందనలు పొందారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాలరావు, బుద్ధి మోహన్ రావు, కెవి. నారాయణ, లలితా పరమేశ్వరి, గుంటూరు శివశంకర్, వివెల్ యన్. నరసింహం, బత్తుల నీలిమ, చైతన్య, మెడబలిమి డేవిడ్, ప్రసన్న ఆంజనేయులు, ఎస్ఎంసి చైర్మన్ చెరుకూరి రాంబాబు, వైస్ చైర్మన్ బండ్ల భారతి, ఓల్డ్ స్టూడెంట్స్ సొసైటీ ప్రెసిడెంట్ ఊటుకూరి శ్రీమన్నారాయణ, జనరల్ సెక్రటరీ రొండా దశరథ రామిరెడ్డి, జాయింట్ సెక్రటరీ కడెం రాముడు విద్యార్థులు పాల్గొన్నారు.

సంతమాగులూరు : సంతమాగులూరు శాఖా గ్రంధాలయంలో గ్రంథపాలకుడు బాదం విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు, కీర్తిశేషులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అద్దంకిలో నివాళులర్పిస్తున్న నాయకులు

బట్టిప్రోలులో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

చుండూరులో మాట్లాడుతున్న బలరాం ప్రసాద్

చుండూరు : మండల పరిధిలోని ఎడ్లపల్లి గ్రామం నున్న శ్రీ ఆలపాటి వెంకటరామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని అఖిల భారతీయ పూర్వ సైనిక్ సేవా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ సైనిక్ సేవా పరిషత్ అధ్యక్షుడు కల్నల్ పాలేటి రాంబాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఇండియన్ ఎయిర్ఎయిర్ ఫోర్స్‌కు చెందిన సి. బలరాంప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బలరాం ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్ ఎలా నిర్దేశించుకోవాలి, ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటిని ఏ విధంగా సాధించవచ్చుననే విషయాల గురించి వివరించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర గురించి తెలియజేసి విద్యార్థులను ఉత్తేజితులను చేశారు. ఈ కార్యక్రమంలో కల్నల్ రవి, ఫ్లైట్ లెఫ్టినెంట్ నాగరాజు, గుంటూరు డిస్ట్రిక్ట్ సైనిక సేవా పరిషత్ అధ్యక్షులడు వి .ఆదినారాయణ, రత్న ప్రసాద్ సుబేదార్ గరిమల నాగేశ్వరరావు , బెల్లంకొండ సురేష్, పాఠశాల పూర్వ విద్యార్థి, ఎడ్లపల్లి మాజీ ఎంపిటిసి రావి సాయి బాబు , సైనిక సేవా పరిషత్ గుంటూరు అధ్యక్షుడు ఐ. రత్న ప్రసాద్ , పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ భయ్యా సతీష్ , పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఎస్కె. జాన్ సైదా, పాఠశాల స్టాఫ్ సెక్రటరీలు రఫీ ఉల్లా, ఇందిరా, రాజ్యలక్ష్మి , ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి.సాయిబాబు, న్యాయ వాది జమద్ బాషా, చిత్రకారుడు జీవి, అధ్యాపకులు సత్యానందం, డానియల్ , నాగరాజు, సురేష్,రాజు పాల్గొన్నారు.

మార్టూరు : స్వాతంత్ర సమర యోధులు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వలపర్ల గ్రామంలోని శ్రీ నేతాజీ విద్యా సంస్థల కరస్పాండెంట్ సయ్యద్ కరీముల్లా నేతాజీ త్ర పటానికి పూల మాల వేసి నివాళుల్పంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ వారి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కొత్తపేట లోని నేతాజీ విగ్రహానికి రోటరీ సభ్యులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ దేవపాలన మాట్లాడుతూ శాంతి విధానంకాదు, పోరాడితేనే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి చివరి వరకూ తను నమ్మిన సిద్ధాంతాన్నే ఆచరించిన మహోన్నత వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, ఎజి షేక్ మహమ్మద్ రఫీ, డాక్టర్ దేవపాలన, సందిరెడ్డి శ్రీనివాసరావు, అంజాద్ బాషా, బత్తిన సురేష్, తమ్మన శ్రీనివాసరావు, నేతాజీ విగ్రహ కమిటీ అధ్యక్షుడు తన్నీరు నాగేశ్వరరావు, గ్రంథపాలకుడు సుగుణరావు తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : వివేకానంద విగ్రహ సాధన కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక స్ఫూర్తి స్థల్ (మినీ ట్యాంక్ బండ్) వద్ద ఉన్న సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమరసత సేవాఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతమాత పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, ధైర్యవంతుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ సైన్యాన్ని తయారు చేసి ధైర్యంగా బ్రిటిష్ వారితో పోరాడిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రావూరి సత్యనారాయణ మూర్తి, కౌతరపు చిదంబరం, చెన్ను ఉమామహేశ్వర రావు, బి. శ్రీనివాసరావు, తిరువీధుల వెంకటేశ్వరరావు, వంగర నాగేశ్వరరావు, ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

బాపట్లలో నివాళులర్పిస్తున్న నాయకులు

చీరాల : చీరాల ఎన్ఆర్అండ్ పిఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, సాయుధ పోరాట యోధుడు, నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు,బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకష్ణ, అమరా వీరాంజనేయులు, చింతా రమేష్, గుద్దంటి రమేష్, పూర్ణ డి.వి.సురేష్, శ్రీనివాసరావు, తిరుపతిరావు, రామబ్రహ్మం, రాముడు,రవి, భాస్కర్,ప్రసాద్,సుబ్బారావు, నాగేశ్వరరావు, కాటమరాజు, వాకింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

చీరాలలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

మార్టూరులో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయుడు, విద్యార్థులు

సంతమాగులూరులో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

వేటపాలెంలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పశువులను పరీక్షిస్తున్న వశువైద్యుడు

పశు వైద్యశిబిరం

ప్రజాశక్తి- పర్చూరు

మండల పరిధిలోని నాగులపాలెంలో పశు సంతోనాత్పత్తి వైద్యశిబిరాన్ని గురువారం నిర్వహించారు.ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచి దాసి సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పశు గణాభివద్ధి సంస్థ అధికారి చేకూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యం ద్వారా 90 శాతం పశువులలో కచ్చితంగా మేలు జాతి పెయ్య దూడలు పుట్టించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎహెచ్ఒ బి.వేణుగోపాల్ స్పెషల్ ఆఫీసర్ పి. షానీలా ఏడీ మాధవి, పశు వైద్యాధికారులు డాక్టర్ భాగ్యరాజు, డాక్టర్ రవి, డాక్టర్ అరుణ, గోపాల మిత్రులు, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంగులూరు : మండల పరిధిలోని కల్లంవారి పాలెం గ్రామంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యుడు డాక్టర్ మురళీకష్ణ పశువులకు వైద్య సేవలు అందించారు. ఈ వైద్యశిబిరంలో 273 పశువులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంగులూరు పశు వైద్యశాల యానిమల్ హస్బెండ్, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపట్నం : మండల పరిధిలోని ప్రజ్ఞం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో కూచినపూడి పశు వైద్యాధికారి డాక్టర్ ఎం.హేమ ప్రియ, పశు వైద్య సిబ్బంది పశువులకు, దూడలకు, గొర్రెలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. .ఈ కార్యక్రమంలో సర్పంచి బసవపూర్ణమ్మ, పశుపోషకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ఎంపిడిఒ

ప్రజాశక్తి -వేటపాలెం : వేటపాలెం ఎంపిడిఒ రాజేష్‌బాబు అరోగ్య సమస్యలతో ఇటీవల సెలవుపై వెళ్లాడు. ఆరోగ్య పరిస్థితి కుదుట పడటంతో గురువారం తిరిగి విధుల్లో చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ తాను ప్రస్తుతం పూర్తి ఆరోగ్యవంతంగా ఉన్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్రజలు కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు తోటి ఉద్యోగుల భాగస్వామ్యంతో మండలాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఒకు యుడిసి మస్తాన్, శ్రీధర్ బాబు,. జూనియర్ అసిస్టెంట్ సుధీర్ అభినందనలు తెలిపారు.

పిచ్చి చెట్లు తొలగింపు

ప్రజాశక్తి - నిజాంపట్నం : రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, టిడిపి నేత అనగాని శివప్రసాద్ చొరవతో జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో నిజాంపట్నం సొసైటీ నూతన భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. అందులో సొసైటీ స్థలంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను జెసిబి గురువారం తొలగించారు. జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య దగ్గర ఉండి మరి పిచ్చిమొక్కలను తొలగింపును పర్యవేక్షించారు. పిచ్చిమొక్కల తొలగింపు అనంతరం స్థలాన్ని లెవెలింగ్ చేయించారు.ఈ సందర్భంగా జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య మాట్లాడుతూ నిజాంపట్నంలో సొసైటీ కార్యాలయానికి శాశ్వత భవనం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. విషయాన్ని తాను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మంత్రి అనగాని సత్యప్రసాద్, అనగాని శివప్రసాద్ చొరవతో సొసైటీ నూతన భవనం నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు మైలా నరేష్ యాదవ్, టిడిపి నాయకులు కేసన మోహనరావు, లంకే మీరయ్య, పచ్చపట్ల గంగరాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బివి.రాఘవులు

'వెలిగొండ' పూర్తి కాకపోవడానికి..

పాలకుల వైఫల్యమే కారణం

- తగినన్ని నిధులు వెంటనే కేటాయించాలి..
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

ప్రజాశక్తి -కనిగిరి, హనుమంతునిపాడు

వెలిగొండ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తికాకపోవడానికి పాలకుల వైఫల్యమే కారణమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి. రాఘవులు విమర్శించారు. కనిగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లాకు నిధుల కేటాయించి అభివద్ధి చేసేందుకు నాటి నుంచి నేటి వరకు పాలకులు దష్టి సారించలేదన్నారు. తక్కువ ఖర్చుతో పశ్చిమ ప్రకాశంకు ఎక్కువ ప్రయోజనం కలిగించే వెలిగొండ ప్రాజెక్టును కాంగ్రెస్, వైసిపి, టిడిపి నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. వెలిగొండ ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తి కాగా.. ఇప్పటివరకు రూ.8 వేల కోట్లు ఖర్చు పెట్టారని, ఇంకా రూ.4 వేల కోట్లు ఖర్చు చేస్తే ఈ ప్రాంతం అభివద్ధి చెందుతుందని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు సాధన కోసం కమ్యూనిస్టులు పోరాడుతున్నారన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే ఎక్కువ ప్రయోజనం కలిగేది కనిగిరి ప్రాంతానికేనని తెలిపారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తన ఉగ్రరూపాన్ని సీఎం చంద్రబాబు వద్ద చూపించి వెలిగొండ ప్రాజెక్టు పూర్తయ్యేలా నిధులు రాబట్టాలని సూచించారు. ప్రజల ప్రాణాలు కోల్పోకుండా శుద్ధ జలాలు అందించేలా చొరవ చూపాలన్నారు. ఉగ్ర నరసింహారెడ్డితో పాటు ప్రకాశం జిల్లాలోని పాలకులందరూ పట్టుబట్టి త్వరలో ఏర్పాటుచేసే బడ్జెట్లో తొలి దశగా రూ.2 వేల కోట్లు, రెండో దశగా మరో రూ.2 వేల కోట్లు కేటాయింపు జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పార్టీలకతీతంగా ప్రకాశం జిల్లా అభివద్ధికి పాటుపడాలని జిల్లా పాలకులకు సూచించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్, జివి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, సిపిఎం కనిగిరి పట్టణ కార్యదర్శి పిసి.కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

'బాలోత్సవం' బ్రోచర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

బాలోత్సవ బ్రోచర్లు , ఎంట్రీ ఫారాలను గురువారం నాడు విడుదల చేశారు. ఫిబ్రవరి 15, 16 తేదీల్లో నిర్వహించనున్న బాలోత్సవ బ్రోచర్లు, ఎంట్రీ ఫారాలను ఆర్జెడి లింగేశ్వర రెడ్డి, ప్రకాశం డి ఈ ఓ ఏ కిరణ్ కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా బాలోత్సవ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండారు లక్ష్మీనారాయణ, కే సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఒంగోలులోని పివిఆర్ ఉన్నత పాఠశాల నిర్వహించే ఈ కార్యక్రమంలో 55 అంశలలో 38 అకాడమిక్ సంబంధించినవి, 27 కల్చరల్ కార్యక్రమాలకు సంబంధించినవిగా పేర్కొన్నారు. అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులు బాలోత్సవంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఎంట్రీ ఫారాలు ఈనెల 26వ తేదీ లోపు అన్ని పాఠశాలలకు అందిస్తామన్నారు, పూర్తి చేసిన ఫారాలను ఫిబ్రవరి 8 లోగా వాట్సాప్ నంబర్‌కు, లేదా వ్యక్తిగతంగా ఒంగోలు ఎల్బీజీ భవన్ లో నేరుగా అందించవచ్చన్నారు. వివరాలకు 94903 00412 నంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈవోలు చంద్రమౌళేశ్వరరావు, శామ్యూల్ ఎంఈఓ లు టి కిషోర్ బాబు, వెంకారెడ్డి,సరస్వతి యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు, కొమ్మోజు శ్రీనివాసరావు ప్రకాశం బాలోత్సవ వర్కింగ్ ప్రెసిడెంట్ డి వీరాంజనేయులు సభ్యులు చిన్నస్వామి,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ఆర్జేడీ, డిఇఒ

పవన్‌తో బాలినేని భేటీ

డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తో ప్రకాశం జిల్లాకు చెందిన మాజీ మంత్రి, జనసేన నాయకుడు బాలినేని శ్రీనివాసరెడ్డి గురువారం భేటీ అయ్యారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్‌ను బాలినేని మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, ఇతర రాజకీయ అంశాలపై చర్చించారు.

కనిగిరిలో సుందరయ్య భవనం ప్రారంభం

ప్రజాశక్తి- కనిగిరి

కనిగిరి పట్టణంలో దాతల సహకారంతో పునర్నిర్మాణం జరిగిన సుందరయ్య భవనాన్ని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు గురువారం ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించడంతో పాటు సమావేశ మందిరాన్ని కూడా ప్రారంభించగా.. గ్రంథాలయాన్ని జెవివి నాయకులు వి.మాలకొండారెడ్డి ప్రారంభించారు. స్టోర్ రూమును సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు ప్రారంభించారు. సిపిఎం జెండాను సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు మాట్లాడారు. ప్రజాసమస్యలపై సిపిఎం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సయ్యద్ హనీఫ్, కంకణాల ఆంజనేయులు, ఎం రమేష్, సిపిఎం పట్టణ కార్యదర్శి పిసి కేశవ రావు, సుందరయ్య భవన స్థల మరియు గ్రంథాలయ నిర్మాణ దాత సూరసాని తిరుపతమ్మ, సిపిఎం నాయకులు పిల్లి తిప్పారెడ్డి, బడుగు వెంకటేశ్వర్లు, ఊసా వెంకటేశ్వర్లు, రాయల్ల మాలకొండయ్య, కంకణాల రమాదేవి, ఊస రాజ్యలక్ష్మి, ఎస్ కే బషీరా, షేక్ బషీర, శాంతి కుమారి, లక్ష్మీ ప్రసన్న, నరేంద్ర, పాండు, జి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య భవనం, రూములను ప్రారంభిస్తున్న బివి.రాఘవులు, మాబు, మాలకొండారెడ్డి

కనిగిరిలోని సుందరయ్య భవనం

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

- గుణాత్మక విద్యను అందించేందుకు కృషి
- జీవో నెంబర్ 117 మారుస్తూ మార్గదర్శకాలు జారీ
- వర్క్‌షాప్‌లో పాఠశాల విద్యా కమిషనర్ విజయరామరాజు వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి గుణాత్మక విద్యను అందించటమే ప్రభుత్వ లక్ష్యమని పాఠశాల విద్యా కమిషనర్ విజయ రామరాజు తెలిపారు. ఒంగోలు ఎంఎస్ ఫంక్షన్ హాలులో పాఠశాలల బలోపేతంపై ప్రకాశం , నెల్లూరు జిల్లాల విద్యా శాఖాధికారులకు గురువారం వర్క్‌షాపు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాఠశాల విద్యా కమిషనర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 117 ప్రకారం 3, 4, 5 తరగతులలను ఉన్నత పాఠశాలలో విలీనం చేయటం, ప్రాథమిక పాఠశాలల్లో కవలం 1, 2 తరగతులు ఉండటంతో డ్రాపౌట్ల సంఖ్య పెరిగిందన్నారు. వీటిని నివారించి పాఠశాల విద్యను బలోపేతం చేయటం, పాఠశాలల పునర్నిర్మాణానికి జీవో 117ను మారుస్తూ మార్గ దర్శకాలు జారీ చేసినట్లు కమిషనర్ తెలిపారు. అందులో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో 60పైన విద్యార్థులు ఉన్న చోట మోడల్ స్కూల్స్‌గా, మార్చి తరగతికొక ఉపాధ్యాయుడు ఉండేలా చేస్తామన్నారు. ప్రాథమికోన్నత్నత పాఠశాలల్లో 6,7, 8 తరగతులలో 60 పైన విద్యార్థులు, మౌలిక వసతులు ఉంటే వాటిని ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. 30 కంటే విద్యార్థులు ఉంటే వాటిని ప్రాథమిక పాఠశాలగా మారుస్తామన్నారు. దూరంగా ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో 60 లోపు విద్యార్థులుంటే ఒకటి నుంచి ఐదు తరగతులు బేసిక్ ప్రైమరీ స్కూలుగా మారుస్తామన్నారు. 1, 2 తరగుతులు ఉన్న చోట ఫౌండేషన్ స్కూలుగా ఉంటాయన్నారు. వర్క్‌షాప్‌లో ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, నెల్లూరు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్, గుంటూరు ఆర్‌జెడి లింగేశ్వర రెడ్డి, ప్రకాశం, నెల్లూరు జిల్లాల విద్యా శాఖాధికారులు ఏ.కిరణ్ కుమార్, ఆర్.బాలాజీ రావు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

'చేనేత'ల సమస్యలకు పరిష్కారమెప్పుడో.?

- చంద్రబాబు హామీలు అమలయ్యేనా.?
- నేడు చేనేత జౌళి శాఖ కార్యాలయాల వద్ద ధర్నా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గత ప్రభుత్వ హయాంలో అనేకరకాలుగా ఇబ్బందులు పడిన చేనేతలు గత ఎన్నికల్లో పలు హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో తమ సమస్యలు ఎంతోకొంత అయినా పరిష్కారానికి నోచుకుంటాయని ఆశలు పెట్టుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆగస్టులో జరిగిన జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నేతన్నల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు గడిచినప్పటికీ నేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తీసుకున్న చర్యలు శూన్యం. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి చేనేత కార్మికుడికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, జీఎస్టీని రద్దు చేస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రద్దు చేయకపోతే రీయింబర్స్‌మెంట్ చేస్తామన్నారు. సహకార సంఘాలకు రావలసిన బకాయిలు రూ.126 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. త్రిఫ్ట్ ఫండ్‌కు రూ.5 కోట్ల నిధులు కేటాయించామని ప్రకటించినప్పటికీ నేటికీ విడుదల చేయలేదు. బడ్జెట్లో చేనేత రంగానికి మొండిచేయి చూపించారు. గత ప్రభుత్వం అమలుచేసిన నేతన నేస్తం పథకాన్ని నూతన ప్రభుత్వం రద్దు చేసి, మరోరూపంలో చేనేతలకు చేయూతనిస్తామన్నారు. చేనేత కార్మికులు పనుల్లేక ఇబ్బందులకు గురవుతూ ఉంటే వారికి రావలసిన రాయితీలను ప్రభుత్వం విడుదల చేయకుండా పవర్ లూమ్స్, జెట్ వీల్స్‌లకు భూములు కేటాయించి సబ్సిడీపై విద్యుత్‌ను ఇస్తూ చేనేత రంగాన్ని పరోక్షంగా దెబ్బతీసోతంది.

రాష్ట్రంలో చేనేతలు అత్యధిక సంఖ్యలో ఉన్న చీరాల, మంగళగిరి ప్రాంతాల్లో గత కాలంగా మాస్టర్ వీవర్ల వద్ద పెద్ద ఎత్తున చేనేత నిల్వలు పెరిగిపోయాయి. దీంతో కోట్ల రూపాయల విలువైన నేతవస్త్రాలు మిగిలిపోయాయి. ఈ కారణంగా మాస్టర్ వీవర్లు చేనేత కార్మికులకు పని తగ్గించారు. అసలే మజూరీలు తక్కువైన నేపథ్యంలో పని లేకపోవడంతో చేనేత కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది. చేనేత రంగ సమస్యలపై ఎన్ని పర్యాయాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన నేత వస్త్రాల నిల్వల కొనుగోలుకు ఎలాంటి ప్రయత్నం జరుగుతున్న దాఖలాలు లేవు. చేనేత బట్టలు కట్టుకుంటాము, చేనేతలను రక్షిస్తాము అని మాటల్లో పాలకపక్షం చెబుతోంది. కానీ నేటి వరకు నిర్దిష్ట చర్యలేవీ చేనేతను రక్షించడానికి తీసుకోలేదు. ఈ నేపథ్యంలో చేనేత నిల్వలు కొనుగోలు చేయాలని, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు చేనేతలకు ఇస్తామని ఇచ్చిన వాగ్దానం అమలు కోసం జివో విడుదల చేయాలని నేతన్నలు కోరుతున్నారు. సహకార సంఘాలకు చెల్లించాల్సిన యారన్ సబ్బిడీ, పావలా వడ్డీ రిబేటు బకాయిలు, త్రిఫ్ట్ ఫండ్ వెంటనే చెల్లించాలని కోరుతున్నారు. చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని, చేనేతపై 30 శాతం రాయితీని కొనసాగించాలని, రానున్న బడ్జెట్లో చేనేత రంగానికి రూ.2 వేల కోట్లు కేటాయించాలని కోరుతున్నారు. పట్టుజరీ నూలు ధరలను 2021 నాటి రేట్లకు తగ్గించాలని, ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న చేనేత కార్మికులకు కూడా త్రిఫ్ట స్కీము అమలు జరపాలని, పవర్‌లూమ్ నుంచి రక్షణ కల్పించాలని, కనీస వేతనాలు అమలు జరపాలని కోరుతున్నారు. నేతన్ననేస్తం చేనేతరంగంలో ఉన్న అందరికి వర్తింపచేయాలి.. చేనేత కార్మికులకు వెల్ఫేర్ ఫండ్ బోర్డు ఏర్పాటు చేయాలన్న డిమాండ్లతో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి చీరాల చేనేతజౌళిశాఖ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ ధర్నాలో జిల్లాలో ఉన్న చేనేతలు అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గద్దె హేమ సుందరబాబు, చేతివత్తుల సమన్వయ కమిటీ జిల్లా కార్యదర్శి పి కొండయ్య పిలుపునిచ్చారు.